# కథ నిజమైతే!

పంతుల నాగేశ్వరరావు




గంట కొట్టి తన కోపాన్ని ప్రదర్శించాడు ప్యూను గొళ్ళాలూడిపోయేలా క్లాస్‌రూముల తాళాలు వేసీ తీసీ తనకోపాన్ని ప్రదర్శించాడు మరో ప్యూను. అయినా మేనేజిమెంటుకి చీమ కుట్టినట్టయినా అన్పించలేదు.

కాలేజీలు సమయానికి సిలబస్ పూర్తి చెయ్యకపోడమో, కంజెక్టివేటిస్ కారణమో కానీ యూనివర్సిటీ పరీక్షలు ఆలస్యంగా పూర్తికాడం, వెంటనే కాలేజీలు తెరవడం జరిగి విద్యార్థులకి సెలవులు లేకుండా పోయాయి. కాలేజీలు పెట్టగానే సమ్మె చేస్తారనుకున్న సిబ్బంది సమ్మె చెయ్యక పోవడంతో "జీతాలు లేకపోయినా ఠంచనుగా మా పేపర్లు దిద్ది మా పాఠాలు చెప్తున్న లెక్చరర్లను చూస్తూ ఉంటే మా కడుపు తరుక్కుపోతోందంటూ, వారు మా మీదెంత దయతల్చినా జీతాల్లేని వారిచేత ఇలా పాఠాలు చెప్పించేసుకోవడం అమానుషం" అంటూ విద్యార్థులే రెండ్రోజులు తరగతుల్ని బహిష్కరించారు. అప్పటికీ మేనేజిమెంటు లొంగలేదు.

ఒకరోజు మంచిముహూర్తం చూసుకొని సాయంత్రం ఆరు గంటలకి మేనేజిమెంట్ వారి కార్యాలయంలో పెద్దలెవరూ లేని సమయం చూసి లెక్చరరంతా పెద్ద ఊరేగింపుగా బయల్దేరి, ఆఫీసు ముందు నిల్చుని నాలుగు కేకలేసి మరీ వచ్చారు అయినా ఏమీ లాభం లేకపోయింది.

ఉత్తినే గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటే లాభం లేదు. ఆ పనేదో నిరాహార దీక్షలంటూ శిబిరాలు వేసి మరీ చేద్దాం అనుకొని రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు లెక్చరర్లు. మొదటి రెండు నెలూ ఎలాగో గడిచినా జీతాలివ్వని మూడో నెల నుంచి అయినా లెక్చరర్ల ఇళ్ళలో ఒకపూట చేస్తున్నదీ ఇదే కదా అని మేనేజిమెంటు వారు దీన్ని పట్టించుకోలేదు.

ఇక చూసి చూసి లాభం లేదని సిబ్బంది అంతా ఫలానా తేదీనుండి సమ్మె చేస్తామంటూ నోటీసిచ్చారు. మరింత కాలంగా పుట్టని వేడి ఇప్పుడిలా ఎందుకు పుట్టిందీ అంటే అదో పెద్ద రాజకీయం లెండి. అది మీరడగా కూడదు, వీళ్ళ ఎసోసియేషన్ నాయకులకి ఇప్పుడు అవసరంవచ్చింది కాబట్టి ఇలా జరుపబడుతున్నదని నేనూ చెప్పకూడదు.

సరే వీళ్ళు సమ్మె చెయ్యడం మొదలెట్టగానే మా సహకారం వీళ్ళకెలా అందించాలా అని ఆలోచించి ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాం. నాలాగే మర్యాదగా ఫీజులు కట్టేస్తున్న కొంతమంది కల్సి పెద్ద ఊరేగింపుగా ప్రిన్సిపాల్ గారి దగ్గరికి బయల్దేరేం.

ఆయన అనుభవజ్ఞుడూ, విద్యార్థుల మనస్తత్వాలు చక్కగా తెలిసినవాడూను. అతనితో –

"అయ్యా మా తండ్రులు ఎంతో శ్రమపడి సంపాదించిన సొమ్ములోంచి ఫీజు కడుతున్నాం. అందువల్ల ఒక్క క్లాసు పోయినా మాకు బాధగా ఉంటుంది. మేం ఫీజు కట్టేం. కాబట్టి మేం క్లాసులకి ఎటెండ్ అయితే ఎలాగైనా క్లాసులు జరిపించాల్సిన బాధ్యత కాలేజీ వారిది. క్లాసులకి మేం ఎటెండ్ అవుతున్నాం. అవి జరిగేలా చూడవల్సిందిగా మా ప్రార్థన. ఒకవేళ మాకు క్లాసులు జరగకపోతే ఈ నష్టాన్ని మేం థర్డ్ టెర్మ్ ఫీజులోంచి

వరముల బలహీనత, గుప్త రోగములకు

**ఉత్తమ చికిత్స!**



పెండ్లికి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి

**Dr.Z.H. ROY** (Govt Rdgd)

**Dr. K. Kesava Rao.** (Govt Regd)

**ఆసియా క్లినిక్**

ఆర్.టి.సి. క్రాస్‌రోడ్

సంధ్యాటాకీస్ ఎదురు,

హైదరాబాద్ – 500020.

కృష్ణాటాకీస్ వద్ద, కడప – 1.

### గమనిక

వ్యక్తుల పేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరు పైన లేదా కార్డుపైన ఉదహరిస్తూ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి పంపండి.

సం.

## కథ నిజమైతే ?

మినహాయించుకోవల్సి వస్తుంది. ఈ విషయంలో మేమంతా కల్సి నిలబడతాం", అని విన్నవించుకున్నాం.

క్లాసులు జరిపించడానికి లెక్చరర్లు లేరు. జరగకపోతే మూడవ టెర్మ్ ఫీజు ......

వెంటనే లెక్చరర్ల కోరికలు కొన్ని తీర్చబడ్డాయి. ఎందుకంటే వాళ్ళు క్లాసులకి వచ్చి పాఠాలు చెప్పవలసిన అవసరం ఉంది కాబట్టి.

* * *

అదీకథ. మరి ప్రతీ కథకీ ఒక నీతి అంటూ ఉంటుందికదా ? మరి కథ నీతేమిటి అని అడగకండి. ఆలోచించండి!

